

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 6-10-2026 పేజీలు : 16


## ట్రాఫిక్ నియమాలు పాటించని పోలీసు వాహనం!

- ఆకతాయిలు వగలగొట్టిన డివైడర్ దారి పోలీసులకూ షార్ట్‌కట్?
- "పోలీసులమే కదా.. మమ్మల్ని ఏం చేస్తారు?" అన్నట్లుగా వ్యవహారం!
- ప్రజలకు ఒక నిబంధన.. పోలీసులకు మరో నిబంధనా?

భీమదేవరపల్లి: అక్టోబర్ 5(విజన్ ఆంధ్ర) : ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన పోలీసులే వాటిని ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

11 పేజీలో...

# సినీ ఫక్కీలో క్యారెట్ లేన్

# గోల్డ్ షాపులో చోరీ

- షట్టర్ పగులగొట్టి రూ.2 కోట్ల సొత్తుతో పరార్
- సీసీ కెమెరాల్లో 7 మంది దుండగులు...అంతరాష్ట్ర ముఠాపై అనుమానం
- మేడిపల్లిలో కలకలం..ప్రత్యేక బృందాలతో పోలీసుల వేట

బోడుప్పల్,అక్టోబర్05(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో జరిగిన భారీ చోరీ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సినీ ఫక్కీలో షట్టర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులను అపహరించి పరారయ్యారు.ఈ ఘటన మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనంగా మారింది.



10 పేజీలో...

## భూసమస్యలను పరిష్కరించడం కోసమే భూభారతి రీ సర్వే ప్రక్రియ

6 పేజీలో...

## సర్ ప్రక్రియలో తప్పుడు దరఖాస్తులపై చర్యలు

– సీఈవో సుదర్శన్ రెడ్డి

5 పేజీలో...

## సీఎస్ఆర్ నిధులతో చౌటకూర్‌లో అభివృద్ధి పనులకు ఊపందిన వేగం

- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..
- గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు సమీకరించే దిశగా చర్యలు

13 పేజీలో...



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- కాంగ్రెస్, ఇండియా కూటమి నేతల డిమాండ్
- తొర్రూరు టౌన్,'ఓటు చోరీ' ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ,
- ఇండియా కూటమి ల భారీ నిరసన

2 పేజీలో...

## ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం

- ఎకో సెన్సిటివ్ జోన్ ను కిలో మీటరుకు తగ్గించాలి
- జనసేన కోర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్

3 పేజీలో...

# మండల రజక సంఘం నూతన అధ్యక్షునిగా సందిల రమేష్..



కుకునూరుపల్లి, అక్టోబర్ 05,విజన్ ఆంధ్ర : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కుకునూరుపల్లి నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సందిల రమేష్, ఉపాధ్యక్షులుగా రుద్రారం ప్రసాద్, బస్వారాజుల కిషన్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బిక్షపతి, యూత్ మండల అధ్యక్షుడిగా ఎలగారి భూపాల్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ లు మాట్లాడుతూ.. రజకుల ఐక్యతే మన ఎజెండాగా సంక్షేమ పథకాలే లక్ష్యంగా, రజక వృత్తిదారుల పెన్షన్ ల కోసం ముందుకు సాగాలని నవంబర్ లో సిద్దిపేట జిల్లాలో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మందమర్రి, అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర) : కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటియూసి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాలను అందించారు. సి.హెచ్.పి,ఏరియా ఆసుపత్రి,సివిల్ డిపార్మెంట్లలో ధర్నా నిర్వహించారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలలో నలభై శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ,లింగయ్య,హరి రామకృష్ణ,ముకుంద రెడ్డి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో ఎలుకల బెడద..

## - పాఠశాల చుట్టు ప్రక్కల దుర్భరమైన వాసన

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 05(విజన్ ఆంధ్ర) : గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఎలుకల బెడద విద్యార్థినులను ఆందోళనకు గురిచేస్తోంది. తాజాగా ఓ విద్యార్థినిని ఎలుక కరిచిన ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో గతంలోనూ పలువురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య లోపం కారణంగా హాస్టల్ పరిసరాల్లో ఎలుకల సమస్య తీవ్రంగా ఉందని వారు పేర్కొన్నారు. ఎలుక కరిచిన విద్యార్థినిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లలేదని, ఘటనను బయటకు చెప్పవద్దని హాస్టల్ ప్రిన్సిపాల్ సూచించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఎలుకల భయంతో విద్యార్థినులు రాత్రి సమయంలో కాళ్లకు షూస్, బూట్లు ధరించి నిద్రించే పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది. విషయం తెలుసుకున్న గూడూరు తహసిల్దార్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎలుకల సమస్యను తక్షణమే పరిష్కరించేలా



చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హాస్టల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు విద్యార్థినుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎలుకల సమస్యపై తక్షణమే చర్యలు తీసుకుని విద్యార్థినులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## - సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టి అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు డిమాండ్



సదాశివపేట : విజన్ ఆంధ్ర : రైతులకు నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సదాశివపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో పొలాల్లో వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ కోతలపై రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆంజనేయులు గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని, విద్యుత్ కోతలకు తక్షణమే స్వస్తి పలకాలని పెద్దగొల్ల ఆంజనేయులు

# ప్రజావాణి బ్యానర్ లో చిన్నారెడ్డి ఫోటో.. మార్పు ఎప్పుడో..?



కుకునూరుపల్లి, అక్టోబర్ 05,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పాత బ్యానర్‌నే కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది. బ్యానర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ మంత్రి సీతక్కతో పాటు మాజీ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఫోటో ఉంది. అయితే ప్రభుత్వం ఇటీవల చిన్నారెడ్డి స్థానంలో విజయారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమించి, ఆమెకు ప్రోటోకాల్ కల్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కుకునూరుపల్లి మండలంలో ప్రజావాణికి పాత బ్యానర్ నే వినియోగిస్తుండటంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వ తాజా ఉత్తర్వులకు అనుగుణంగా బ్యానర్ ను కూడా మార్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## - కాంగ్రెస్, ఇండియా కూటమి నేతల డిమాండ్
## - తొర్రూరు టౌన్,'ఓటు చోరీ' ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ,
## - ఇండియా కూటమి ల భారీ నిరసన

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 05(విజన్ ఆంధ్ర) : తొర్రూరు టౌన్,'ఓటు చోరీ' ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా తొర్రూరులో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇండియా కూటమి పిలుపుతో సీపీఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ,బీఎస్పీ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఓటరుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎవరూ హరించలేరన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనికి బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు



హక్కును పరిరక్షించాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లు తొలగించారంటూ వారు ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అడుగుతున్న వివరాలు దేశంలోని సంచార జాతులు, వలస జీవుల పరిస్థితులకు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. ఒకే చోట స్థిర నివాసం లేని వారు సంబంధిత ఫారాలను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఎంతో కీలకమైందని, జీవించి ఉన్న ఓటరు తన ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి రాకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండిస్తూ, చెల్లని నమోదులను తొలగించేందుకు ఈ ప్రక్రియ అవసరమని పేర్కొంటోంది.

విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ

నిరసన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్‌కుమార్, వైస్ చైర్మన్ రజని సోమశేఖర్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరు రవీంద్రాచారి, ముద్దసాని సురేష్, తమ్మెర విశ్వేశ్వరరావు,కొత్తపల్లి రవి,ఎండీ ఖలీల్, ఆనేపురం వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేకల కుమార్, దొంగరి శంకర్, జూలూరు జగన్, జక్క మహబూబ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, ధర్మారపు కిరణ్, ఓమా బిక్షపతి, అశోక్, సాయన్న, మహేందర్‌తో పాటు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఇండియా కూటమి, బీఎస్పీ, మైనార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ధరలపై హరీశ్ ఫైర్..

## -నాలుగు నెలల్లో 25 శాతం పెరిగాయంటూ విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 5: రాష్ట్రంలో నిత్యావసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతోందన్నారు. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వాహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు. ఉత్పత్తి పెరిగితే బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్నంటుతున్నాయని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి .. రేవంత్ సర్కార్ నేల చూపులు చేస్తోంది. నిత్యవసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. సామాన్యుడిపై పెనుభారం పడుతుంటే పౌరసరఫరాల శాఖ మొద్దు నిద్రలో ఉంది. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలి. నిత్యావసరాల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తుంటే.. ధరలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దారుణం. ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ వైఫల్యానికి సామాన్య ప్రజలే మూల్యం చెల్లిస్తున్నారు. సన్నబియ్యం ధరలు కేవలం నాలుగు నెలల్లోనే 25 శాతం పెరగడం ప్రభుత్వానికి కనిపించడం లేదా? రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం... మరి ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సింది పోయి.. బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్ని అంటుతున్నాయి?' అని ప్రశ్నించారు.

'మీరు ఇస్తున్న సన్నబియ్యం పథకం సఫలం అయితే, ఎందుకు బియ్యం ధరలు అదుపు తప్పుతున్నాయి? మీరు ఇస్తున్న నాణ్యత లేని సన్నబియ్యాన్ని ప్రజలు వినియోగించడం లేదని చెప్పడానికి ఇది నిదర్శనం కాక మరేమిటి? ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు ఎమ్ఎస్‌పీ(మీస్రా) పేరిట దక్కుతున్నది నామమాత్రపు ధర. కానీ మధ్య దళారులుకు దక్కుతున్నది క్వింటాకు రూ.8000 పై మాటే. రైతుకు గిట్టుబాటు ధర లేదు.. ఉల్లి రూ.70, వెల్లుల్లి రూ.240, పల్లినూనె రూ.210, పెసరపప్పు రూ.125, కందిపప్పు రూ.165 ధరలు అడ్డగోలుగా పెరిగితే సామాన్య కుటుంబం ఎలా బతకాలి? వంటింటి బడ్జెట్ తారుమారవుతున్నా.. పౌరసరఫరాల శాఖ ఏం చేస్తోంది? ధరల పర్యవేక్షణ గాలికి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ప్రజల జేబులు ఖాళీ అవుతుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం కాదు.. వెంటనే చర్యలు తీసుకోవాలి. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక మార్జిన్లపై తక్షణం నిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సన్నబియ్యం సహా నిత్యావసరాల ధరలకు వెంటనే అడ్డుకట్ట వేసి, సామాన్యుడిపై పడుతున్న భారం నుంచి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం

- ఎకో సెన్సిటివి జోన్ ను కిలో మీటరుకు తగ్గించాలి
- జనసేన కోర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్




జన్నారం, అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర) : ప్రజా స మస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే జనసేన పార్టీ లక్ష్యమని పెద్దపల్లి, ఆది లాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల జనసేన కోఆ ర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్ అన్నారు. సోమవారం రోజున ఆయన జన్నారం మండలంలో పర్యటించా రు. ముందుగా టైగర్ జోన్ ఎత్తివేయాలని మండ లకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పోనక ల్ గ్రామానికి చెందిన సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమాచారి 45 రోజులుగా చే స్తున్న రిలే దీక్షకు ఆయన మద్దతు తెలిపి ధీక్షలో కూర్చున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని ఒక కిలోమీటర్‌కు తగ్గించే వరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తా మని తెలిపారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి జనసేన పార్టీ త రపున తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం మండలంలోని మురిమడుగు గ్రామం లోని సత్య సాయినగర్‌లో కాలాని దళితుల ఇళ్లకు సమీపంలో అటవీశాఖ అధికారులు తవ్విన కం దకాలను పరిశీలించారు. అటవీశాఖ అధికారులు ఇండ్ల సమీపంలో కంధకాలు తవ్వడం సరికాదని కందకాలలో పడి ఎవరైనా ప్రమాదానికి గురై ప్రాణా లు కోల్పోతే అందుకు అటవీశాఖ అధికారులే బా ధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరిం చారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి, ఇళ్లకు సమీపంలో తవ్విన కందకాల విషయంలో తగిన చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు ఆవుల సాగర్, ఎం. పవన్ కళ్యాణ్, ఏ చరణ్ మండల నాయకులు మూగ ల వెంకటేష్, బి. రాజ్ వెంకట్, బి. రాజేందర్, సం జీవ్, టి. బద్రి, సురేష్ గౌడ్, స్వరాజ్, సిద్ధార్థ, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులకు ఎప్పటికీ గుర్తుపెట్టుకోవాలి...

## - చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ



చేగుంట అక్టోబర్ ఐదు విజన్ ఆంధ్ర : చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో ఉన్న, ఉపాధ్యాయులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని, తల్లి తండ్రి తర్వాత ఉపాధ్యాయులే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తారని, విద్యార్థులను చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపు నడిపించే వారే ఉపాధ్యాయులని, కాబట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలు విని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారన్నారు. చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను సన్మానించడం గొప్ప విషయం అని, మీరు మా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులందరినీ సన్మానించడం చాలా సంతోషమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు రఘుపతి,సుధాకర్ రెడ్డి,రాధ, రమా, రమాదేవి,చల్లా లక్ష్మణ్,సరస్వతి,,రావుల వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్, శ్రీవాణి,మనోహర్ రావు,శారదా, ఉమా దేవి,ఉమా మహేశ్వరీ, విజయలత, కవిత,హిమవర్ష తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వాణిలో బాల్కొండ డబల్ బెడ్ రూముల పై ఫిర్యాదు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) అక్టోబట్ 05 : నిజామాబాద్ జిల్లా బాల్కొండలో డబుల్ బెడ్ రూముల పంపిణి లో అవకత వకలు జరిగాయని " సబ్ కలెక్టర్ స్థాయి అధికారితో " బహిరంగ విచారణ జరిపితే నిజ నిజాలు బయటకు వస్తాయని కోరుతూ బాల్కొండ కు చెందిన అసలైన నిరుపేదలు (15) మంది సోమవారం రోజు ప్రజా వాణి లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.బాల్కొండ లో ప్రజా పాలన / గ్రామ సభలో "డబల్ బెడ్రూము" ల కోసం ధరఖాస్తూ చేసుకున్న వారి వద్దకు గ్రామ పంచా యతీ కార్యదర్శి / రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే సమయంలో వారికి అనుకూలంగా ఉన్న ప్రైవేట్ వ్యక్తుల్ని నియమించుకొని "డబల్ బెడ్‌రూమ్ " దర ఖాస్తూదారుల నుండి డబ్బులు ఇచ్చుకున్న వాళ్ళకే "ఆన్‌లైన్ నంబర్లు ఇచ్చినట్లు"అలాగే డబ్బులు ఇవ్వని వారి పేర్లు 2వ విడత డబుల్ బెడ్‌రూమ్ జాభితాలో లేనందున వేల మంది ఆన్లైన్ నెంబర్లు లేని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజా పాలన రిజిస్టర్ / దరఖాస్తూల్లో ఆన్లైన్ నుంబర్స్ మాయం ప్రభుత్వ యంత్రాంగం / గ్రామ పంచాయతీల ద్వారా నిర్వహించబడిన "డబుల్ బెడ్‌రూమ్ " ఇళ్ల దర ఖాస్తుల రిజిస్టర్లు కనిపించకపోవడమే కాకుండా, వేలాది మంది దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని వారు దరఖాస్తులో వివరించారు. మండల అభివృద్ధి అధికారి (వీణా) రెవెన్యూ అధికారికి సమర్పించిన ఆన్‌లైన్ నంబర్లు కలిగిన జాబితా తో పాటు "లబ్ధి దారుల" జాబితాలో, వరుస సంఖ్యలు (01) నుండి (54) వరకు ఇంటి నంబర్లు ఉండగా క్రమ సంఖ్య (55) నుండి (99) జాబితాలో ఇంటి నంబర్లు ఎందుకు చూపించలేదని పైగా




బాల్కొండ మండల అభివృద్ధి రెవెన్యూ తహసీల్ధర్ గారికి సమర్పించిన "అనర్హుల రిజిస్టర్"జాబితాలో, వరుస సంఖ్యలు 1 నుండి 407 వరకు ఆన్‌లైన్ నంబర్లు లేకుండా కేవలం ఇంటి నంబర్లు మాత్రమే ఉన్నాయని,408 నుండి 987 వరకు ఆన్‌లైన్ నంబర్లు ఇచ్చి, ఇంటి నంబర్లు చూపించక పోవడంలోఆంతర్యం ఏమిటో తెలియడం లేదని వారు దరఖాస్తులో వివరించారు.బాల్కొండలో మొదటి మరియు 2వ విడత డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఒకే ఇంటికి 2 నుండి 3 డబుల్ బెడ్‌రూమ్ పొందినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.బాల్కొండలోని మొదటి మరియు రెండవ దశ లబ్ధిదారుల జాబితాలోని వారి కులం, ఇంటి నంబర్, ఆధార్ నంబర్ మరియు ఆన్‌లైన్ నమోదు వివరాలపై విచారణ చెస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.ఇది ఇలా ఉండగా డబల్ బెడ్ రూముల గంధర గోలానికి ముఖ్య సూత్ర దారి మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు మండల పరిషత్ అధికారి ఇద్దరూ కలిసి ప్రజా పాలన / గ్రామ సభల్లో దరఖా స్తూ చేసుకున్న వారందరికి ఆన్‌లైన్ నంబర్లు కేటా యించకుండా, కేవలం డబ్బులు సమర్పించిన వారికి మాత్రమే ఆన్‌లైన్ నంబర్లు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని వారు ఆరోపిస్తూ తప్పుల తడక జాభితాను వారు కలెక్టర్ కు అందజేశారు. 2వ విడుత పంపిణి లో అవినీతి

సెప్టెంబర్ 30 వ తేదీ సాయంత్రం 6:30 నుండి రాత్రి 9:00 గ్రామ పంచాయతి లో 'రెండవ విడత' డబుల్ బెడ్‌రూమ్ జాబితాను గ్రామ పంచాయతి లో సర్పంచ్ తో కలసి కొందరు నాయకులచే లబ్ది దారుల జాబితను తైయ్యారు చేసి రెవెన్యూ తహసీల్దర్ కు రాత్రి 9:34 లకు అందజేయగ," లక్కీ డ్రా నిర్వహన కంటే ముందే " లబ్ది దారులు మరియు వారి పేర్లను సిఫార్సు చేసిన బ్రోకర్లు అదే రోజు (సెప్టెంబర్ 30 న) రాత్రి 9:45 నిమిషాలకు"లక్కీ డ్రా" వేదికకు చేరుకొవడం విశేషంగా ఉందని, రాత్రి 10:08 గంటలకు తహసీల్దార్ అక్కడికి చేరుకుని లక్కీ డ్రా తీస్తూ పేర్లు పిలిచే సమ యంలో వేదిక ముందు ఉన్నవారు తమ చేతులు పైకెత్తి తామే లబ్ధి దారులమని చెప్పడం గమనార్హం.ఈ లబ్ధి దారులలో కొందరు బాల్కొండ కు 3 నెలల క్రితమే ఆర్మూర్ నుండి వచ్చిన వారు,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు, వ్యవసాయ భూములు, స్వంత ఇల్లు,ఆర్థికంగా బల పడిన వారు,మరో ఇద్దరు జర్నలిస్టుల రక్త సంబందీ కులకు,ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే వైద్యుల రక్త సంబందీకు లకు,మరియు రాజకీయ నాయకుల రక్తసంబంధీకులు ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

తేదీ 30-09-2026 రాత్రి "లక్కీడ్రా" ఎంపికైన అభ్యర్థుల జాభితాను రద్దు చేసి, "లక్కీడ్రా" ఎంపికైన అభ్యర్థులను మరియు ప్రజా పాలనలో / గ్రామ సభలో డబుల్ బెడ్ రూమ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరినీ గ్రామంలో "చాటింపు ద్వారా" పిలిపించి, బాల్కొండలోని పాఠశాల మైదానంలో "సబ్-కలెక్టర్ స్థాయి అధికారి" సమక్షంలో వారిని హాజరు పరచండి (పరేడ్ చేయించండి) దీంతో నిజ నిజాలు బయటికి వస్తాయి వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు.

# సంతకు వెళుతున్నారా చోరీల పట్ల జాగ్రత్త వహించండి

- ఎస్ఐ రమేష్




తెలకపల్లి,అక్టోబర్ 5( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ సూచించారు రద్దీగా ఉన్న సమయంలో ప్రజలు కొనుగోళ్లలో బిజీగా ఉండడాన్ని ఆసరాగా చేసుకుని సెల్ ఫోన్లను తమ చేతివాటంతో దొంగలు కొట్టేసే ప్రమాదం ఉందని మొబైల్స్ భద్రంగా ఉంచుకోవాలని ఎస్సై తెలిపారు అదేవిధంగా కూరగాయలు సరుకులు కొనుగోలు చేశాక ఫోన్ పే గూగుల్ పే ద్వారా చెల్లింపులు చేసే సమయంలో యూపీఐ పిన్ పాస్వర్డ్ లను రహస్యంగా నమోదు చేయాలని వ్యాపారుల క్యూఆర్ కోడ్ లను సరిచూసుకొని స్కాన్ చేయాలని తెలిపారు మహిళలు బంగారం నగలు వంటి బ్యాగుల పట్ల జాగ్రత్త ఉండాలని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 డయల్ కి సమాచారం అందించాలని ఎస్సై రమేష్ తెలిపారు.

## అథ్లెటిక్స్‌లో నాగభూషణ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ




బాసర : అక్టోబర్ 5 : విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నాగభూషణ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొత్తం ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అండర్-10 విభాగంలో 5వ తరగతి విద్యార్థిని స్నేహ, 4వ తరగతి విద్యార్థి శివసాయి, అండర్-12 విభాగంలో 5వ తరగతి విద్యార్థిని శ్రీలత, అండర్-14 విభాగంలో 7వ తరగతి విద్యార్థిని గంగసాగర, 8వ తరగతి విద్యార్థి చంద్రకాంత్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను సర్పంచ్ వెంకటేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ జారికోట్ బాబురావు, ప్రధానోపాధ్యాయురాలు సులోచన, పీటీ ఉపాధ్యాయుడు నవీన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా విద్యార్థుల కొరకై సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం

-పంతులు తండా సర్పంచ్ చిన్ననాయక్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 5 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలో సోమవారం రోజున పాఠశాలలో అల్పాహార(బ్రేక్ ఫాస్ట్) పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు మరియు ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే సంకల్పంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ముఖ్యమంత్రి అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) పథకం నేడు మన ఎంపీపీఎస్ పంతులు తండా పాఠశాలలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ యొక్క పథకం వలన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉదయాన్నే పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం,నిరంతర హాజరు శాతాన్ని పెంచడం మరియు చదువుపై ఏకాగ్రత కుదిరేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారాన్ని అందించడం జరుగుతోందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అలాగే గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లకు కనీస గౌరవం దక్కడం లేదు

- మండల వార్డు మెంబర్ల ఫోరమ్ నాయకులు



గజ్వేల్, 05 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశానుసారం, సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు ముక్కు అనిల్, కుకునూరుపల్లి మండల అధ్యక్షులు దేవి నరసింహులు ఆధ్వర్యంలో గజ్వేల్ మండల వార్డు మెంబర్ల ఫోరమ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గజ్వేల్ మండల నూతన కార్యవర్గం అధ్యక్షులు జూపల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు చిట్యాల ఎల్లం, చేర్యాల కర్ణాకర్, నిమ్మ స్వామి, పాండవుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు పాండవుల వెంకటేష్, బీద శివకుమార్, కార్యదర్శులు మంతూరి కరుణాకర్, కోరమైన స్వామి, కార్యవర్గ సభ్యులు గంగల్ల కృష్ణ లు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో వార్డు మెంబర్లకు కనీస గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరించలేని పరిస్థితి నెలకొందని, పంచాయతీల్లో పెత్తనమంతా సర్పంచ్‌ల చేతిలోనే ఉంటోందని విమర్శించారు. వార్డు మెంబర్ల హక్కుల సాధనకు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఫోరమ్ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పోరాడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలి

- వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



గజ్వేల్, 05 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, రైతులకు తక్షణమే 24 గంటల ఉచిత విద్యుత్ మరియు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అనంతరం పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి సబ్ స్టేషన్‌లోని విద్యుత్ సరఫరా లాగ్ బుక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 12 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పి కేవలం 7 గంటలు మాత్రమే ఇస్తుండటంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లో-వోల్టేజ్ కారణంగా మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎకరానికి 25,000 నుంచి 30,000 వరకు పెట్టుబడి పెట్టిన రైతులు నీరు లేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నుంచి కాలువలకు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, కెసిఆర్ పాలన మాదిరిగా నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి పుష్కలంగా నీటిని తరలిస్తూ ఇక్కడి పొలాలను ఎడారులు మారుస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి 24 గంటల ఉచిత విద్యుత్ అందించకపోతే, రాబోయే 2-3 రోజుల్లో వేలాది మంది రైతులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్పర్సన్ పద్మా బాయి నర్సింగరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, కొండపాక పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ వైస్ చైర్మన్ జక్కియుద్దీన్, మాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, కౌన్సిలర్లు మామిడి శ్రీధర్, బొగ్గుల స్వప్న సురేష్, కప్ప మమతా పోచయ్య, కనకయ్య, కోట బాబు, మాజీ సర్పంచ్ స్వామి, మాజీ కౌన్సిలర్ మార్కంటి కనకయ్య, నాయకులు అహ్మద్, హనుమంత్ రెడ్డి, స్వామి చారి, వాజిద్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# మందమర్రిలో ఆయిల్ పామ్ తోట



## 2 హెక్టార్ల విస్తీర్ణంలో 285 మొక్కలు

మందమర్రి, అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర) : ఏరియాలో మూసి వేసిన కేకే 2 భూగర్భ గని ఆవరణలో రెండు హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 285 మొక్కలతో ఆయిల్ పామ్ తోటను నూతనంగా ఏర్పాటు చేసినట్లు జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం గని ఆవరణలో సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణితో కలిసి జీఎం రాధాకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆశించిన బొగ్గు ఉత్పత్తితో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఉన్నత అధికారులు,ఉద్యోగులు పాల్గొని మొక్కలు నాటారు.

# అక్కన్నపేట మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం

## విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది:

## - ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం, అక్కన్నపేట మండలంలో విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అక్కన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించారు. అనంతరం ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు, తరగతుల్లో ఏకాగ్రతతో చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని జంగపల్లి ఐలయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు అల్పాహారం అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చని అన్నారు.
విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అభినందించి, సద్వినియోగం చేసుకోవాలని జంగపల్లి ఐలయ్య పిలుపునిచ్చారు.

# సర్ ప్రక్రియలో తప్పుడు దరఖాస్తులపై చర్యలు

## – సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 5: తెలంగాణ సర్–2026పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి సోమవారం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రకటనలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫామ్–6, 6ఏ, 7, 8లో కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్న దరఖాస్తుదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఓటర్ల పేర్ల తొలగింపు, అభ్యంతరాల కోసం ఉద్దేశించిన ఫామ్–7లో భారీగా దరఖాస్తులు దాఖలయ్యాయి. అయితే వాటిలో కొన్ని నకిలీవని ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సీఈవో సుదర్శన్ రెడ్డి ఈ ఆదేశాలు జారీ చేశారు. ఫామ్–7లో తప్పుడు సమాచారం సమర్పిస్తున్న వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం--1950లోని సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ(ERO-Electoral Registration Officer)లకు ఆయన సూచించారు. చర్యలకు ముందు విచారణ నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్––1960లోని రూల్ 20 ప్రకారం విచారణ సాగాలని చెప్పారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ డీఈఓతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లకు, డీఈఓలకు ఉత్తర్వులు జారీ చేశారు.

# అధికారంలోకి వచ్చి 34 నెలలైనా మమ్మల్ని పట్టించుకోరా?

## – మల్లన్నసాగర్ నిర్వాసితుల ఆవేదన



గజ్వేల్, 05 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్న భూయజమానుల తరఫున మల్లన్నసాగర్ (ఏటిగడ్డ కిష్టాపూర్) ఆర్ అండ్ ఆర్ కాలనీ భూ నిర్వాసితులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. గతంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో నిర్వాసితుల హక్కుల కోసం ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 2 రోజుల దీక్షను ఈ సందర్భంగా నిర్వాసితులు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 34 నెలలు కావస్తున్నా, తమకు రూపాయి పరిహారం కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్, హరీష్ రావుల పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని న్యాయపోరాటం చేసినందుకు బిఆర్ఎస్ నాయకులు తమను గేలి చేస్తున్నారని, “ఇప్పుడు చిప్ప పట్టుకుని అడుక్కున్నా పట్టించుకునేవారు లేరు” అని కించపరుస్తున్నారని తెలిపారు. 03.12.2025 రోజున సీఎం కార్యాలయం నుండి సిద్దిపేట కలెక్టర్‌కు లేఖ వెళ్లినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. న్యాయవాదులు ముందుకు రాని సమయంలో తమ తరఫున నిలబడి ధైర్యాన్నిచ్చిన దామోదర రాజనర్సింహకి తమ సమస్యలన్నీ తెలుసని, ఆయన చొరవతో కలెక్టర్‌కు 3 సార్లు లేఖలు రాసినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన చెందారు. “భూమికి భూమి ఇప్పించమని” అడిగితే, “మీ భూములు ఉన్న చోటికే వెళ్లి అడుక్కోండి” అని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని ఆరోపించారు. బ్రతకడానికి పని లేక దుర్భర జీవితం గడుపుతున్నామని, తమ సమస్యలు తీరకపోతే గాంధేయ మార్గంలోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పరిహారాలు రాక, పెండింగ్ కేసుల సమాచారం తెలియక తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్న తమకు తక్షణమే న్యాయం చేయాలని నిర్వాసితులు ముఖ్యమంత్రిని వేడుకున్నారు.

# పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 06: వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. పద్మశాలి సంఘం సభ్యులు చంద్రారెడ్డి ని కలిసి శాలువా, పుష్పగుచాలతో సత్కారించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సభ్యులు, ఆలయ కమిటీ నేతలు, మహిళలు పెద్దఎత్తున చంద్రారెడ్డి ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆదిలాబాద్‌లో ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో గల మాల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంఘం జిల్లాధ్యక్షుడు కొప్పుల రమేష్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం, బడుగు బలహీనవర్గాల గూడు కోసం కాకా ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సింగరి అశోక్, వ్యవస్థాపక అధ్యక్షుడు బేర దేవన్న, మేదరి స్వామి, ముచ్చ రఘు తదితరులు పాల్గొన్నారు.



# అవడంలో పేకాట స్థావరంపై దాడి



## ఏడుగురు అరెస్టు.. రూ.10,110 నగదు స్వాధీనం

బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర : నెన్నెల మండలంలోని అవడం గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్, నెన్నెల పోలీసులు ఆదివారం రాత్రి దాడి చేశారు. నార్కోటిక్ టీమ్/ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ఐలు దీకొండ రమేష్, లచ్చన్న, సిబ్బంది, నెన్నెల పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 10,110 నగదు, 52 పేకముక్కలు, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న సామగ్రిని తదుపరి చట్టపరమైన చర్యలు కోసం నెన్నెల పోలీసులకు అప్పగించారు.

అక్రమ పేకాట, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారమిచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# భూసమస్యలను పరిష్కరించడం కోసమే భూభారతి రీ సర్వే ప్రక్రియ

## కేశవాపూర్ లో భూ భారతి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కే. హైమావతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 5 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలో భూ భారతి రీ సర్వే ప్రక్రియను సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలను శాశ్వత పరిష్కారం అందించడం కోసం భూ భారతి రీ సర్వే చేపట్టిందని తెలిపారు. ముందుగా రెవెన్యూ, సర్వే గ్రామ సరిహద్దులు సర్వే చేసాక, ప్రభుత్వ స్థలాలకు గుర్తించి వాటి చుట్టూ హద్దులు పాతాలని ఆదేశించారు. భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రీ సర్వే వేగంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి, 6, 7 లక్షలతో రోవర్స్ అధునాతన యంత్రాలు కొనుగోలు చేస్తున్నట్లు తద్వారా సర్వే వేగంగా పూర్తవుతుందని



తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ గూర్చి రైతులతో మాట్లాడారు. రీ సర్వే వలన శాశ్వత పరిష్కారం లభిస్తుంది అంటే తప్పనిసరిగా అధికారులకు అన్ని విధాల రైతులు, భూ హక్కుదారులు సహకరిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ మధుసూదన్ సర్వే అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాణి దుర్గావతికి ఘన నివాళి...

బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర : కాసిపేట మండల కేంద్రంలోని కొండాపూర్ కుమ్రంభీం చౌరస్తాలో వీరనారి రాణి దుర్గావతి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాణి దుర్గావతి గోండ్వానా సామ్రాజ్య పాలకురాలిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. మొఘలుల దండయాత్రలను ధైర్యసాహసాలతో ఎదుర్కొని, రాజ్యాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ప్రాణత్యాగం చేసిన వీరవనితగా కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు మడావి



వెంకటేశ్వర్, ఉపాధ్యక్షుడు కనక రాజు, ఆదివాసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ శంకర్, ఉపాధ్యక్షుడు కోడప అనంతరావు, కాసిపేట మండల ఉపాధ్యక్షుడు ఆత్రం సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కుర్సెంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వాహనం ఢీకొని ఇద్దరు మృతి

- సంఘటనకు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే
- నిర్లక్ష్యంగా నడిరోడ్డుపై చెత్త వేస్తున్న వ్యాపారస్తులపై చర్యలేవి
- ప్రధాన రహదారిపై చెత్త సేకరిస్తున్న వాహనాలు నడిరోడ్డుపై కాకుండా రోడ్డు పక్కన నిలపాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సోమవారం ఉదయం హనుమకొండ రోడ్డులో పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరిస్తున్న ట్రాక్టర్లు ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందడం ఒకరికి తీవ్ర గాయాలపై ఆసుపత్రి పాలయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో మృతుల కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. కానీ ఈ దురదృష్ట ప్రమాద సంఘటనకు మున్సిపల్ కమిషనర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యం వల్ల హుస్నాబాద్ లో పెద్ద ప్రమాదం జరిగిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపారులు మున్సిపాలిటీ నిబంధనలు పాటించని ఎంతమంది వ్యాపారులపై చర్యలు తీసుకున్నారని, వ్యాపారుల నిర్లక్ష్యమా లేక మునిసిపల్ అధికారుల వీరి నిర్లక్ష్యమేనన్నారు. నడి రోడ్లపై చెత్త



చెదారం వేయడం, వ్యాపారుల యొక్క తడి చెత్త పొడి చెత్త బుట్టలు గాని సంచులు గాని ఏమైనాయ్యాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కమిషనర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ వ్యాపారులతో ఏమైనా కుమ్మక్కు అయినారా ప్రజలకు తెలపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి వ్యాపారి రోడ్ల పైన చెత్త వేయడం వల్ల మున్సిపల్ సిబ్బంది ప్రాణానికి తెగించి ప్రమాదాలకు ఎదురెళ్లి చెత్తను తీసివేయం జరుగుతుందని, గతంలో కూడా పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని, ప్రధాన రహదారిపై కార్మికులు సేకరిస్తున్న క్రమంలో కనీసం అధికారులు పర్యవేక్షణ కూడా చేయడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో సోమవారం రోజున భారీ మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. కమిషనర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ట్రాక్టర్లకు మున్సిపల్ నిబంధనలు చెప్పారు గానీ దాని అమలు చేయని వ్యాపారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ వెంటనే నిబంధన పాటించని వ్యాపారులపై చర్యలతో పాటు వారి యొక్క లైసెన్సులను రద్దు చేయాలని, పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరిస్తున్న క్రమంలో ప్రత్యేకంగా పర్యవేక్షణ కొరకే అధికారిని నియమించాలని, పారిశుద్ధ్య వాహనాలు రోడ్డుపై కాకుండా రోడ్డు పక్కన నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సన్మానం



బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ, సుపరిపాలనను పురస్కరించుకుని 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సోమవారం బెల్లంపల్లిలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించారు. పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ పట్టి వెంకటకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందించడంతోపాటు గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, నాయకులు దూది ప్రకాష్, జీడుల రాములు, యువమోర్చా అధ్యక్షుడు తోటపల్లి ఓంసాయి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఇప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు బీజేపీ సన్మానం

బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర: భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించారు. బోయపల్లి, బోయపల్లి బోర్డు అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలను సన్మానించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ సిబ్బంది సేవలు కీలకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకుడు పులగం తిరుపతి, మండల అధ్యక్షుడు దూడపాక భరత్‌కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, చోక్కాల నాగభూషణ్, కామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకా జయంతి వేడుకలు

మందమర్రి, అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర) : మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సూపర్ బజార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. అలాగే క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పోడ్నాల శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాక్టరేట్ పొందిన అధ్యాపకుడికి సన్మానం



బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగంలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న గజెల్లి మోహన్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా సోమవారం కళాశాలలో సన్మానించారు. రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకుని కళాశాలకు వచ్చిన ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు ఉన్నత విద్యార్హతలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. డాక్టరేట్ సాధించిన మోహన్‌ను అభినందించారు. తన పీహెచ్‌డీ సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### – విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: డీఈవో మాధవి

గాదిగూడ,అక్టోబరు5(విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం నార్నూర్, గాదిగూడ ఉమ్మడి మండలాల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించి పలు పాఠశాలలను తనిఖీ చేశారు.నార్నూర్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు మాధ్యమం, ఆదర్శ పాఠశాలను డీఈవో తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలతో పాటు పాఠశాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల చదవడం, రాయడం, ప్రాథమిక గణితంపై అవగాహనను పరీక్షించారు. అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

**మధ్యాహ్న భోజనం పరిశీలన**

పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. వంటగది, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం గాదిగూడ మండలంలోని సాంగ్వి ఎంపీపీఎస్‌ను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరు, విద్యా సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమర్థంగా వినియోగించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంగ్లిష్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యా బోధనలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారులు మనోహర్, రమేష్, సీఆర్పీలు గోవింద్, వినోద్, ఉపాధ్యాయులు పవార్ అనిత, కుమ్రం బాజీరావ్ తదితరులు ఉన్నారు.



# న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

### దాడులను ఖండిస్తూ హుస్నాబాద్ లో నిరసన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 5 : న్యాయవాదులపై దాడులకు నిరసనగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని కోర్టు ఎదుట సోమవారం న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. చేర్యాల,రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో న్యాయవాదులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు.దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం మరిన్ని భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సీనియర్ న్యాయవాదులకు గన్‌మెన్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బాకం సంపత్, మాజీ ఏజీపీ కన్నోజు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు కొమ్ముల రమేష్, షార్ఫుద్దీన్, బోయిని సురేష్, కొంకాట శ్రీనివాస్, దీకొండ ప్రవీణ్‌కుమార్, బానోత్ శ్రీనివాస్ నాయక్, శిఖ ప్రదీప్, ఉప్పరపల్లి సంపత్, జెరిపోతుల కిరణ్, అన్నబోయిన శ్రీశైలం, పారనంది ప్రవీణ్, జాగత్వాల్, విశ్వతేజ, రాజ్యలక్ష్మి, సువర్ణప్రియ, విజ్జగిరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.





# కుమ్మరి సంఘం అధ్యక్షులుగా అశోక్ ప్రజాపతి ఏకగ్రీవం

గజ్వేల్ నియోజకవర్గం, 05 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : వర్గల్ మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులుగా అశోక్ ప్రజాపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిధిలోని నాచారంలో రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ప్రజాపతి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించగా, మీనాజీపేటకు చెందిన అశోక్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అలాగే మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా ఎలగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, దేవేందర్, కార్యదర్శులుగా ప్రవీణ్, అశోక్, ప్రచార కార్యదర్శిగా మధు, సలహాదారులుగా శ్రీనివాస్, సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా మల్లేశం, కనకయ్య, కనకరాజు, రవి, నర్సింలు, బాబు, సదానందం, పెంటయ్య, నర్సింలు, స్వామి లను ఎన్నుకోగా, రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ ప్రజాపతి నియామక పత్రాలు అందజేశారు. ఈ మేరకు వారు బాధ్యతలు స్వీకరించారు.

# వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

గజ్వేల్, 05 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని అంగడిపేట్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అమావాస్యను పురస్కరించుకుని వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీవారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు దూబకుంట నాగమణి – గోదావరి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన దూబకుంట రుక్మయ్య – భాగ్యలక్ష్మి దంపతులు, దూబకుంట లక్ష్మణ్, కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో "అన్నదానం మహాదానం" అని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే మిన్నయైన సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. పితృపక్షాల పవిత్ర సమయాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ దాతల ఉదార స్వభావం, సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని



వెల్లడించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించిన దూబకుంట కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ దంపతులు, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య, ఉప్పల కృష్ణమూర్తి, కైలాస ప్రశాంత్, ఉమేష్, గందె సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

## – పీహెచ్‌సీల తనిఖీలో వైద్యాధికారుల సూచనలు

గాదిగూడ, అక్టోబర్ 05(విజన్ ఆంధ్ర ) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సాధన సూచించారు. సోమవారం అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్, ఎన్‌హెచ్‌ఎం డీపీవో దేవిదాస్ నాయక్ జాదవ్‌తో కలిసి ఝరి, గాదిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీల్లోని వైద్య సేవలు, రికార్డులు, నివేదికలు, మౌలిక వసతులను పరిశీలించారు. భవనాల పరిస్థితి, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. వర్షాకాలం, చలికాలంలో వచ్చే జ్వరాలు, డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, జ్వరం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా ప్రజలకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.

# వివాదాలకు మారు పేరుగా దౌల్తాబాద్ షాపింగ్ కాంప్లెక్స్!

- లక్షల్లో కిరాయి బకాయిలు.. పూర్తయినా అందుబాటులోకి రాని దుకాణాలు
- రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు పూర్తి.. ఆరు నెలలుగా నిరుపయోగం
- స్వాధీనం చేసుకోవడంలో జాప్యంపై స్థానికుల విమర్శలు
- ప్రైవేటు భవన యజమానులకు మేలు చేసేందుకేనా? అంటూ అనుమానాలు





దౌల్తాబాద్,అక్టోబర్ 5(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ వివాదాలకు మారు పేరుగా మారుతోంది. ఒకవైపు గతంలో దుకాణాల కిరాయికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయినట్లు ఆరోపణలు ఉండగా. మరోవైపు అసంపూర్తిగా ఉన్న భవనానికి రూ. 10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు పూర్తి చేసినా, ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులు పూర్తి చేసి ఆరు నెలలు గడుస్తున్నా భవనం నిరుపయోగంగా ఉండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### నిధులు వెచ్చించినా ఉపయోగం శూన్యం

దౌల్తాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గతంలో అసంపూర్తిగా ఉండేది. భవనాన్ని పూర్తిచేసేందుకు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి సుమారు రూ. 10 లక్షలు వెచ్చించి పనులు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తయి ఆరు నెలలు దాటినప్పటికీ.. దుకాణాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజాధనం వెచ్చించినా ప్రయోజనం లేకుండా పోతోందని స్థానికులు వాపోతున్నారు.

### కిరాయిల బకాయిలు.. ఆదాయానికి గండి

ఇప్పటికే షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన దుకాణాల కిరాయిల విషయంలో కూడా పలు సమస్యలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో దుకాణాలను అద్దెకు తీసుకున్న కొందరి నుంచి లక్షల రూపాయల మేర కిరాయి బకాయిలు రావాల్సి ఉందనే చర్చ ఉంది. పంచాయతీకి ఆదాయం సమకూర్చాల్సిన వాణిజ్య సముదాయం నుంచే బకాయిలు పేరుకుపోవడం. కొత్త భవనం పూర్తయినా వినియోగంలోకి రాకపోవడం పంచాయతీ నిర్వహణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం ఎప్పుడు?

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో సంబంధిత శాఖ నుంచి గ్రామ పంచాయతీ భవనాన్ని స్వాధీనం తీసుకుని, దుకాణాలను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. అయితే ఆ ప్రక్రియ పూర్తికాకపోవడంతో భవనం వినియోగంలోకి రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### పంచాయతీకి అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాం

ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ రామ్‌కుమార్‌ను వివరణ కోరగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, గ్రామ పంచాయతీకి అప్పగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీంతో భవనాన్ని స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీపై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### జాప్యానికి కారణమేంటి?

నిర్మాణం పూర్తయిన భవనాన్ని పంచాయతీ ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవనం అందుబాటులోకి వస్తే పంచాయతీకి దుకాణాల ద్వారా క్రమం తప్పకుండా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోందో అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

### ప్రైవేటు భవన యజమానులకు మేలు చేసేందుకేనా?

షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి వస్తే స్థానికంగా అద్దె దుకాణాల లభ్యత పెరిగి, ప్రైవేటు భవనాల్లో దుకాణాలకు డిమాండ్ తగ్గే అవకాశం ఉందని కొందరు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పంచాయతీ కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా భవనాన్ని పంచాయతీరాజ్ శాఖ నుంచి స్వాధీనం చేసుకోవడంలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత పంచాయతీ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది.

### ప్రజాధనం పంచాయతీ ఆదాయం.. ఎవరి బాధ్యత?

ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేసిన భవనం నెలల తరబడి నిరుపయోగంగా ఉండటం వల్ల ఒకవైపు ప్రజాధనం వృథా అవుతుండగా.. మరోవైపు పంచాయతీకి రావాల్సిన ఆదాయం కూడా కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే పంచాయతీ ఆధీనంలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం దుకాణాలను కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. భవనం అప్పగింతలో జాప్యానికి అసలు కారణమేంటి? గతంలో పేరుకుపోయిన కిరాయి బకాయిల వసూళ్ల పరిస్థితి ఏమిటి? కొత్త దుకాణాలను ఏ నిబంధనల ప్రకారం కేటాయించనున్నారు? పంచాయతీకి సమకూరాల్సిన ఆదాయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.




## ఆర్టీసీ బలోపేతానికి కార్మిక పరిషత్ కృషి

బెల్లంపల్లి అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర: ఆర్టీసీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావడానికి కార్మిక పరిషత్ కృషి చేస్తుందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్‌సింగ్ తెలిపారు. సోమవారం బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నూతన ఉద్యోగాల కల్పన, డిపోల ఏర్పాటు, మహిళా సిబ్బందికి రక్షణ, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తామని చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. వన్‌మెన్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల్లో కార్మిక పరిషత్ ప్యానెల్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతినెల 1వ తేదీనే జీతాలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్

అదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర): టీజీఎస్‌ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ డిపో వద్ద నిర్వహించిన సభలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూ సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ బలపరిచిన టీడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డిని 'బాణం' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, నేతలు కంది శ్రీనివాస రెడ్డి, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో పెచ్చులు ఊడిపడటం దారుణం

### - కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: - రాదండి దేవేందర్

భూపాలపల్లి అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి ప్రభుత్వ వైద్యశాల భవనంలో పెచ్చులు ఊడిపడి కూలిపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని, ఇది కాంట్రాక్టర్ నాసిరకం పనితనం, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని
బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా భవనం పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఆసుపత్రి నిర్మాణంలో నాసిరకం పనులు జరిగాయా? నిర్మాణ నాణ్యతను పరిశీలించడంలో ఇంజనీరింగ్ అధికారులు విఫలమయ్యారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జరిగిన ఘటనలను ప్రజలు ఇంకా మరచిపోలేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే ప్రభుత్వం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణంగా ఒక ప్రభుత్వ భవనం దశాబ్దాల పాటు మన్నికగా ఉండాల్సి ఉండగా, నిర్మాణం పూర్తయి ఎక్కువ కాలం గడవకముందే పెచ్చులు ఊడిపడి కూలిపోవడం తీవ్రమైన ఇంజనీరింగ్ వైఫల్యంగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యతను నిర్ధారించి కఠిన చర్యలు తీసుకోవాలని రాదండి దేవేందర్ డిమాండ్ చేశారు. నాసిరకం నిర్మాణానికి సహకరించిన అధికారులను సస్పెండ్ చేసి, విచారణలో వారి తప్పిదాలు రుజువైతే సర్వీస్ నుంచి తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నాసిరకం నిర్మాణానికి బాధ్యుడైన కాంట్రాక్టర్‌పై



చర్యలు తీసుకుని, అతని కాంట్రాక్ట్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అతని నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని నిపుణులతో పూర్తిస్థాయిలో తనిఖీ చేయించి, రోగులు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటనలో ఎవరైనా బాధితులై ఉంటే వారికి తగిన ఎక్స్‌గ్రేషియా, వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ పనితీరు ఆధారంగానే ఖరీఫ్ 2026-27 ధాన్యం కేటాయింపులు అక్టోబర్ 31లోగా వేలం ధాన్యం బకాయిలు చెల్లించాలి

### : అదనపు కలెక్టర్ హరిప్రియ

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సీఎంఆర్ డెలివరీలు, వేలం ధాన్యం బకాయి చెల్లింపులపై సమీక్షించారు. ఖరీఫ్ 2026-27లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు సీఎంఆర్ పనితీరు ఆధారంగా చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు.
రబీ 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయి చెల్లింపులను అక్టోబర్ 31లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖరీఫ్, రబీ 2025-26కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. చెల్లింపులు, సీఎంఆర్ డెలివరీల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే, సివిల్ సప్లయిస్ కమిషనర్




సూచనల మేరకు ఆర్ఆర్ యాక్ట్ అమలు సహా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి (కాకా):

### - డి.సి.పి. ఎ. భాస్కర్

నస్పూర్ (మంచిర్యాల), అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర): కార్మికులు, పేదలు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన గొప్ప కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని డి.సి.పి. ఎ. భాస్కర్ అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి జయంతిని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.సి.పి. ఎ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా కార్మిక శాఖ అధికారి క్రాంతి మరియు ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి



ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా డి.సి.పి. ఎ. భాస్కర్ మాట్లాడిన ముఖ్యాంశాలు:
కార్మిక సంక్షేమం, డిగ్నిటీ ఆఫ్ లేబర్: దేశ ప్రగతికి కార్మికులే పునాది అని నమ్మిన వ్యక్తి కాకా. కార్మికులకు కేవలం వేతనాలు మాత్రమే కాకుండా "డిగ్నిటీ ఆఫ్ లేబర్" (శ్రమకు తగిన గౌరవం) లభించాలని ఆయన జీవితాంతం కృషి చేశారు. వసతి సౌకర్యం, జాతీయ గుడిసెల సంఘం: ఆహారం, దుస్తులు, నివాసం ప్రతి ఒక్కరికీ ముఖ్యమని గుర్తించి, జాతీయ గుడిసెల సంఘం ద్వారా గుడిసెలలో నివసించే పేదలకు నివాస సౌకర్యాలు కల్పించారు. దాదాపు 30 కాలనీలలో ఇళ్ల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి పేదల జీవితాల్లో వెలుగులు నింపింది. సామాజిక న్యాయం, అంబేద్కర్ ఆశయాలు: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలిచి సామాజిక న్యాయం కోసం పోరాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.
గిగ్ వర్కర్ల చట్టం, వారసుల కృషి: కాకా వెంకటస్వామి వారసులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో ఉన్న గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కొత్త చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడిపల్లి సర్వే నంబర్ 103 లో కబ్జాలమయం...




- ప్రభుత్వ భూముల పరిరక్షణలో మేడిపల్లి రెవెన్యూ యంత్రాంగం విఫలమా..?
- ఆర్డీఓ జోక్యంతోనే కదిలిన అధికారులు..
- సర్వే నంబర్ 103లో కబ్జాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

బోడుప్పల్,అక్టోబర్05(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు, నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు, సామాజిక కార్యకర్తలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మేడిపల్లి పరిధిలోని సర్వే నంబర్ 103లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఘటన రెవెన్యూ వ్యవస్థ పనితీరుపై విమర్శలకు దారితీసింది.స్థానిక సామాజిక కార్యకర్త మూడి మార్టిన్ తెలిపిన వివరాల ప్రకారం సర్వే నంబర్ 103లోని ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపోవడం, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు.అయితే అదే అంశంపై కీసర రెవెన్యూ డివిజనల్ అధికారికి (ఆర్డీఓ) ఫిర్యాదు చేసిన వెంటనే పరిస్థితి మారిందని స్థానికులు చెబుతున్నారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. దీంతో మండల స్థాయి అధికారులు స్వయంగా స్పందించకుండా ఉన్నా, ఉన్నతాధికారుల జోక్యంతోనే చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి. వాటిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉంటుంది.అయితే ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించకుండా,సమస్య తీవ్రరూపం దాల్చిన తర్వాత చర్యలు చేపట్టడం వల్ల ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు జరిగిన తర్వాత తొలగించడం కంటే, ముందస్తు నిఘా ద్వారా కబ్జాలను అడ్డుకోవడం అవసరమని వారు సూచిస్తున్నారు.

# ఎర్రజెండా విలువల కోసం చివరి వరకు నిలబడిన మాతృమూర్తి నారాయణమ్మ గారు..!

**- నారాయణమ్మ గారి సంస్మరణ సభలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ,ఏపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ పి. మధుగారు.**

వీపనగండ్ల:- ఎర్రజెండా విలువల కోసం చివరి వరకు నిలబడిన మాతృమూర్తి నారాయణమ్మ గారు అని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు, ఏపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు పి.మధుగారు అన్నారు.సోమవారం వీపనగండ్ల మండల కేంద్రంలోని యుటిఎఫ్ నేత రవి ప్రసాద్ గౌడ్,జెవివి నేత జితేందర్ గౌడ్,రాంబాబు గౌడ్ గార్ల మాతృమూర్తి నారాయణమ్మ గారి సంస్మరణ సభ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీపనగండ్లలో ఎర్రజెండా ప్రారంభం అయ్యిందని, ఎర్రజెండా దెబ్బకు నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారినే గుమ్మడం గ్రామంలో అడుగు పెట్టించిందని వారు గుర్తు చేశారు. విలువల కోసం, నీతివంతమైన రాజకీయాల కోసం,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన ఎర్రజెండ చరిత్ర సాగిందని,ఈ చరిత్రలో ఎర్రజెండా పక్షాన నిలబడ్డ నారాయణమ్మ గారు విలువల కోసం చివరి వరకు నిలబడి తమ కుమారులను నూతన సమాజ నిర్మాణం వైపు నడిపించిన మాతృమూర్తి అన్నారు.ఆమెకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. దేశంలో కొంతమంది చేతుల్లోనే సంపద పోగవుతుందని దీనివల్లనే నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. అందుకే శ్రామిక వర్గాల రాజ్యం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు.

అమ్మ స్ఫూర్తి ఆదర్శవంతమైనది..!

అమ్మ యొక్క స్ఫూర్తి ఆదర్శవంతమైనదని యూటీఎఫ్ నేత రవి ప్రసాద్ గౌడ్,జెవివి నేత జితేందర్ గౌడ్,రాంబాబు అన్నారు.వారి మాతృమూర్తి సంస్మరణ సభ సందర్భంగా వారు మాట్లాడుతూ...అనేక నిర్బంధాలు అనుభవిస్తున్న తరుణంలో ఏ స్వార్థం లేకుండా తమ కొడుకులుగా మమ్మల్ని చదువుతో పాటు ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉండే విధంగా ధైర్యాన్ని నూరి పోసిందని అన్నారు. ఉద్యమానికి కేంద్రంగా ఉన్న తమ ఇంటికి ఏ కార్యకర్త వచ్చినా ఎర్రజెండా ఆలోచనలను పంచుకునేది అన్నారు. అమ్మగారు మా మధ్యలో లేకున్నా తన ఆలోచనలు,మాకు ఇచ్చిన స్ఫూర్తి ఎప్పటికీ బ్రతికే ఉంటుందని వారు అన్నారు.

ఈ సంస్మరణ సభా కార్యక్రమంలో సిపిఎం ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్,ప్రొఫెసర్ రామచంద్రయ్య గారు,సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బార్,సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్లు లక్ష్మారెడ్డి, సింగోటం,జీఎం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరరావు,రాజా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరప్రసాద్,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ఎస్ గోపి,మండ్ల రాజు,దీ=ా మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,ప్రజా సంఘాల నేతలు డి. కృష్ణయ్య,రాధాకృష్ణ,మహబూబ్ పాషా,మండ్ల కృష్ణయ్య,శాంతమ్మ,వెంకటస్వామి,మురళి,ఆశన్న,ఈశ్వర్,ఆది,రామన్ గౌడ్,రాముడు,రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు మార్పుల వెనుక అసలు కథ ఏమిటి?స్థానిక ఎమ్మెల్యే

- సదరు భవన యజమాని మధ్య ఎన్ ఎస్ ఆర్ హోటల్‌లో ఒప్పందం ఎంత?
- 25 అడుగుల రోడ్డును 15 అడుగులకు కుదించారా లేదా?
- అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలి ఎస్ పి కే సాగర్ డిమాండ్
- అధికారులు నిష్పక్షపాతంగా ఉండకపోతే హైకోర్టు ఆశ్రయిస్తాం



భూపాలపల్లి అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర ) అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డు వెడల్పు, అలైన్‌మెంట్‌లో చోటుచేసుకున్న మార్పులపై సంబంధిత అధికారులు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎస్.పి.కే. సాగర్ డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కలని ఓపెన్‌కాస్ట్ వైపు రహదారి అభివృద్ధి కోసం ప్రభుత్వం పనులు చేపట్టిన నేపథ్యంలో, ఇప్పుడు రోడ్డు వెడల్పులో మార్పులు జరిగాయని ప్రజలనుండి వస్తున్న సమాచారం మరి మార్పులు వచ్చాయా లేదా ఒకవేళ మార్పులు వస్తే ఈ మార్పులు ఎందుకు వచ్చాయనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని ఆయన కోరారు? భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ వరకు గత ప్రభుత్వంలో గతంలో ఎన్ని ఫీట్ల రోడ్డున కేటాయించారు ఇప్పుడు ఎన్ని ఫీట్ల రోడ్డు పోతా ఉంది అంబేద్కర్ సెంటర్లో ఒక కీలకమైన భవనం కూల్చుటకు 25 నుండి 15 కుదించిన మాట వాస్తవమేనా లేదా ఈ మార్పు ఎవరి నిర్ణయం? ఏ అధికారి ఆదేశించారు అధికారిని ఎవరు ఆదేశించారు? ఏ సర్వే, మ్యాప్ లేదా టెక్నికల్ రిపోర్ట్ ఆధారంగా రోడ్డు వెడల్పు తగ్గించారు భూపాలపల్లి జిల్లా ప్రజలకు స్పష్టత ఇవ్వాలి అని వారు అన్నారు? అదేవిధంగా, స్థానికంగా ఎన్నికైనటువంటి ఎమ్మెల్యే మరియు సదరు భవన యజమాని మధ్య గుడెప్పాడ్ ఎన్ ఎస్ ఆర్ హోటల్‌లో సమావేశం అయినట్లు వస్తున్న సమాచారం తర్వాత ఈ ఒక్క రోడ్డు వెడల్పు విస్తీర్ణంలో మార్పులు జరిగినట్లు సమాచారం ఇది వాస్తవమేనా దీనికి స్థానిక ఎమ్మెల్యే కూడా సమాధానం ఇవ్వాలి అసలు ఒప్పందం జరిగిందా? జరిగితే ఆ ఒప్పందం ఎంత? దానికి సంబంధించిన సమాధానం తక్షణమే ఎమ్మెల్యే స్పందించి స్పష్టత భూపాలపల్లి మున్సిపాలిటీ జిల్లా ప్రజలకు ఇవ్వాలని ఎస్.పి.కే. సాగర్ డిమాండ్ చేశారు అలాగే మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు రోడ్డు వైడింగ్ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన న్యాయం చేయడం సరైన విధానం కాదనీ నిష్పక్షపాతంగా రోడ్డు వెడల్పు విషయంలో ఎమ్మెల్యే సహకరించాలని వారు ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు అలాగే స్థానికంగా జీవనోపాధి కోల్పోయినటువంటి చెరువు వ్యాపారులను గుర్తించి అధికారుల ద్వారా స్థానిక ఎమ్మెల్యే సమగ్ర విచారణ జరిపించి వారికి శాశ్వతంగా ఉపాధి కొరకు షెటర్లను ఏర్పాటు చేయించాలని అలాగే చిరు వ్యాపారస్తులు కూడా ఇట్టి రోడ్డు వెడల్పు కార్యక్రమానికి సహకరించాలని వారు కోరారు. అలాగే"ప్రజల కోసం నిర్మిస్తున్న రహదారి విషయంలో 25 అడుగుల నుంచి 15 అడుగులకు మార్పు జరిగితే దానికి కారణం ప్రజలకు తెలియాలి. ఎవరికైనా ప్రత్యేక ప్రయోజనం కలిగించేలా మార్పు జరిగిందనే అనుమానం ఉంటే, అధికారులు రికార్డులతో వాస్తవాన్ని స్పష్టం చేయాలి. రోడ్డు ప్రజలదా? లేక కొందరి ప్రయోజనాల కోసమా? అనే సందేహానికి అధికారులే సమాధానం చెప్పాలి" అని ఇప్పుడు (అలాగే మేము భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడే వ్యక్తులం కాదని కాకపోతే నియోజకవర్గం అభివృద్ధి నిష్పక్షపాతంగా జరగాలని కోరుకునే వ్యక్తులమని వారు అన్నారు. అధికారులు లేక స్థానిక పాలకులు జోక్యాల వల్ల నియోజకవర్గాన్ని చిన్న భిన్నం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఎదురు ఉన్నది ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రోడ్డు వైడింగ్ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు తేలుతే గౌరవ రాష్ట్ర న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించే పరిస్థితులు ఎదురవుతాయని ఎస్.పి.కే. సాగర్ అన్నారు.



## ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కళా ప్రదర్శన

### నెల్లుట్లలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కళా ప్రదర్శన కార్యక్రమాన్ని సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బత్తిని వేణు, వీసీడీసీ చైర్మన్ బత్తిని అశోక్, నాయకులు గాడిపెల్లి ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, కళాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు (అక్టోబర్6)న దిశ సమావేశం




మహబూబ్‌నగర్ : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల కింద అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించేందుకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి. కె అరుణ అధ్యక్షతన నేడు (అక్టోబర్ 6) జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో దిశ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు.

సోమవారం ప్రజావాణి అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల కింద అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతితో పాటు గత దిశ సమావేశంలో ఇచ్చిన సూచనలు, ఆదేశాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఉదయం 10.30 గంటలకు సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గత దిశ సమావేశంలో శాఖల వారీగా ఇచ్చిన ఆదేశాలు, పెండింగ్ అంశాలు, వాటిపై తీసుకున్న చర్యలు, పనుల ప్రస్తుత స్థితి, పురోగతి, కొత్తగా మంజూరైన పనులు, లబ్ధిదారుల వివరాలతో అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. గత సమావేశం మినిట్స్ ఆధారంగా ప్రతి శాఖకు సంబంధించిన అంశాలపై యాక్షన్ టేకన్ రిపోర్ట్ (ఏటీఆర్) సమర్పించాలని, ఎలాంటి నివేదికలు పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

దిశ సమావేశానికి సంబంధించిన నోట్స్, ప్రెజెంటేషన్ల తయారీకి అవసరమైన పూర్తి వివరాలను అధికారులు ముందుగానే అందించాలని కలెక్టర్ సూచించారు. గత సమావేశంలో ఇచ్చిన సూచనలు, ఆదేశాల అమలుపై స్పష్టమైన వివరాలతో అధికారులు సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, డి.ఆర్.ఓ ఎ. నిర్మల, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జెడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి. పి. ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించని పోలీసు వాహనం!



**ఆకతాయిలు పగలగొట్టిన డివైడర్ దారి పోలీసులకూ షార్ట్‌కట్?**

**“పోలీసులమే కదా.. మమ్మల్ని ఏం చేస్తారు?” అన్నట్లుగా వ్యవహారం!**

**ప్రజలకు ఒక నిబంధన.. పోలీసులకు మరో నిబంధనా?**

భీమదేవరపల్లి: అక్టోబర్ 5(విజన్ ఆంధ్ర) : ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన పోలీసులే వాటిని ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి నుంచి ముల్కనూరు వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన డివైడర్‌ను కొందరు ఆకతాయిలు పగలగొట్టి రోడ్డు దాటేందుకు అక్రమంగా మార్గంగా ఉపయోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే దారిని పోలీసు వాహనం కూడా రోడ్డు దాటేందుకు ఉపయోగిస్తున్న దృశ్యాలు చర్చనీయాంశంగా మారాయి.

సాధారణ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచిస్తుంటారు. డివైడర్‌ను దాటి రోడ్డు దాటడం ప్రమాదకరమని హెచ్చరిస్తుంటారు. అయితే, అదే నిబంధనలను అమలు చేయాల్సిన పోలీసు వాహనమే డివైడర్ ధ్వంసమైన ప్రదేశం నుంచి రహదారిని దాటడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డివైడర్‌ను పగలగొట్టి ఏర్పడిన మార్గాలను మూసివేయాల్సిన అధికారులు.. వాటినే వినియోగించడం వల్ల నిబంధనలు ఉల్లంఘించేందుకు ఇతర వాహనదారులకు కూడా ప్రోత్సాహం లభిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

చట్టాన్ని అమలు చేయాల్సిన వారే నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రజలకు పోలీసులు ఏ విధంగా ఆదర్శంగా నిలుస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసు వాహనానికి అత్యవసర పరిస్థితి ఉన్న సందర్భాలు మినహా, సాధారణ రాకపోకల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత పోలీసులకూ ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

కొత్తపల్లి--ముల్కనూరు మార్గంలో డివైడర్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రమాదాలకు దారితీసే ఈ అనధికార మార్గాలను వెంటనే మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో పోలీసు వాహనాలు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

### సినీ ఫక్కీలో క్యారెట్ లేన్

# గోల్డ్ షాపులో చోరీ



బోడుప్పల్,అక్టోబర్05(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్యారెట్ లేన్ గోల్డ్ షాపులో జరిగిన భారీ చోరీ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సినీ ఫక్కీలో షట్టర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులను అపహరించి పరారయ్యారు.ఈ ఘటన మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనంగా మారింది.సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో దుండగులు షాపు షట్టర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఉదయం 7 గంటల ప్రాంతంలో బిల్డింగ్ వాచ్‌మన్ షట్టర్ ధ్వంసమైనట్లు గుర్తించి షాపు యాజమాన్యానికి సమాచారం అందించాడు. యాజమాన్యం అక్కడికి చేరుకుని పరిశీలించగా షాపులోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో భారీ చోరీ జరిగినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న వెంటనే ఏసీపీ మోహన్ కుమార్, క్రైమ్ ఏసీపీ గుణశేఖర్, మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి, ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు.

**సీసీ కెమెరాల్లో రికార్డు...**

షాపులోని సీసీ కెమెరాల ఫుటేజీలో మొత్తం ఏడుగురు వ్యక్తులు షట్టర్ పగులగొట్టినట్లు, వారిలో ఒకరు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు స్పష్టంగా కనిపించినట్లు సమాచారం. నిందితుల కదలికలు, వ్యవహరించిన తీరు పరిశీలించిన పోలీసులు ఇది అంతరాష్ట్ర దొంగల ముఠా పని కావచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక బృందాల గాలింపు...**

దుండగులు ఏ మార్గంలో వచ్చారు,ఎంతసేపు షాపులో ఉన్నారు,చోరీ చేసిన సొత్తును ఎలా తరలించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించి నిందితుల జాడ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.చోరీకి గురైన సొత్తు ఖచ్చితమైన విలువ యాజమాన్యం ఫిర్యాదు,దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.



## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన వార్డు మెంబర్ కొమ్ము రాకేష్

తెలకపల్లి, అక్టోబర్ 5 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని పదవ వార్డులో స్థానిక వార్డు మెంబర్ కొమ్ము రాకేష్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ పరిశుభ్రతను పాటించడం ద్వారా మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా డ్రైనేజీ పనులను చేపడుతున్నామని కాలనీ పరిశుభ్రతను మెరుగు పరచడమే తన లక్ష్యమని వార్డు మెంబర్ రాకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సొంటె మల్లేష్, నాయకులు కొమ్ము ఆనంద్, మల్లేష్ ,పవన్, లక్ష్మణ్, శ్రీకాంత్, విజయ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీకి సంబు నారమ్మ సేవలు చిరస్మరణీయం: పి. మధు

వీపనగండ్ల, అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర : సీపీఎం పార్టీకి సంబు నారమ్మ అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన సంబు నారమ్మ సంస్మరణ సభను సోమవారం నరసింహనగర్‌లో సీపీఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాజీ రాజ్యసభ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఎం మాజీ కార్యదర్శి పి. మధు, తెలంగాణ రాష్ట్ర సీపీఎం ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, ప్రొఫెసర్ రామచందర్ పాల్గొని మాట్లాడారు.గ్రామంలో సీపీఎం పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సంబు నారమ్మ ఎల్లప్పుడూ అండగా నిలిచేవారని వారు గుర్తుచేశారు. ఆమె పిల్లలు రవిప్రసాద్ గౌడ్, జితేందర్ గౌడ్, రాంబాబు గౌడ్‌లు అభ్యుదయ భావజాలం వైపు పయనించే సమయంలో వారికి నారమ్మ వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా ఆమె ఎంతో సహకారం అందించారని పేర్కొన్నారు.నారమ్మ సేవలు, ఆమె అందించిన ధైర్యం, ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జబ్బార్, సీనియర్ నాయకులు రాంరెడ్డి, తూంకుంట భాస్కర్‌రెడ్డి, కిల్లే గోపాల్, బీఆర్ఎస్ మండల నాయకుడు సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్, జేవీవీ రాష్ట్ర నాయకులు, యూటీఎఫ్ నాయకులు, కుటుంబ సభ్యులు, సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15న జంగుబాయి దేవస్థానంలో దీపారాధన

నార్నూర్, అక్టోబర్ 05(విజన్ ఆంధ్ర ): జంగుబాయి దేవస్థానం పరిధిలోని రాయితాడ్ కోటపరందోలి గుహలో దసరా సందర్భంగా నిర్వహించనున్న దీపారాధన కార్యక్రమానికి తేదీ ఖరారైంది. సోమవారం గుండాల గ్రామంలో తుంరం పెద్దన్న ఇంట్లో నిర్వహించిన సమావేశంలో దేవస్థానం పెద్దలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 10న అమావాస్య అనంతరం ఐదు రోజుల తర్వాత, అక్టోబర్ 15న గురువారం సాయంత్రం దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జంగుబాయి దేవస్థానం చైర్మన్ సలాం శ్యాంరావు తెలిపారు. ఈ ఏడాది వెట్టి వారి నాయకత్వంలో కార్యక్రమాలను నిర్వహించాలని పెద్దలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి 8 ఇళ్లకు చెందిన కుటుంబాలతో పాటు సోర్యాలు, భక్తులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అక్టోబర్ 15న సాయంత్రం 4 గంటలకు



అందరూ జంగుబాయి దేవస్థానానికి చేరుకోవాలని సూచించారు. జంగుమాతను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సమ్మిళిత విద్య అందించేందుకు చర్యలు

## – ఎఫ్ డిఓ రామ్మోహన్

జన్నారం, సెప్టెంబర్ 05 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని అటవీ భూములను ఆక్ర మించిన, అట్టి భూములను అమ్మిన లేదా కొనుగో లు చేసిన చట్టరీత్యా నేరమని చర్యలు తప్పవని జన్నారం ఎఫ్ డిఓ రామ్మోహన్ హెచ్చరించారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ డివిజన్ లోని ఇంధనపల్లి రేంజ్ పరిధికి చెందిన కలమడుగు బిట్ కంపార్టుమెంట్ నెంబర్ 233 లోని మురిమడుగు గ్రామంలో ఆక్రమ ణకు గురైన 8 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసకొని చుట్టూ కంధకం ఏర్పాటు చేసినట్లు ఆయ న తెలిపారు. అదేవిధంగా ఇదే కంపార్టుమెంట్ లో గత మూడు నెలల క్రితం 5 ఎకరాల భూమి మొ త్తం కలిపి 13 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కలమడుగు బిట్ పరిధిలో 530 ఎకరాలకు అటవీ హక్కుల చట్టం కింద జీవనాధారంగా పంటలు పండించుకోవడానికి గిరి జనులకు హక్కులు ఇవ్వబడ్డాయని ధానిలో 330 ఎకరాల భూమి అక్రమనకు గురైనట్లు తెలిపారు. ఆక్రమిత అటవీ భూములు తిరిగి స్వాధీనం చేసు కునే కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆ దేశాల మేరకు ఆక్రమణలను తొలగించి తిరిగి భూ మిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని మరల ఆక్రమణకు గురికాకుండా వుండేందుకు చుట్టూ కం ధకాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అటవీ భూములను ఆక్రమించిన, అమ్మడం లేదా కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని చర్యలు తప్పవని తెలిపారు.

# చిలిపిచెడ్ తహసీల్దార్ కార్యాలయం ప్రపోజల్ లో తప్పుల తడక

## – విచారణకు డిమాండ్

చిలిపిచేడ్, అక్టోబర్ 5 విజన్ ఆంధ్ర: నూతనంగా ఏర్పడిన చిలిపిచెడ్ మండల తహసీల్దార్ కార్యాలయం కోసం కింది స్థాయి అధికారులు పంపిన ప్రపోజల్ లో తప్పుల తడకలు బయటపడ్డాయి. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి, తప్పుడు రిపోర్ట్ పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జూల అనిల్ డిమాండ్ చేశారు. శీలంపల్లి గేటు వద్ద తహసీల్దార్ కార్యాలయం కోసం పంపిన ప్రపోజల్ లో పొజిషన్ ను తప్పుగా చూపించారని ఆరోపణ. అసలు పొజిషన్ మాధవ రెడ్డి గారిది అయితే, దుష్యంత్ రెడ్డి, ధర్మారెడ్డి, భూపాల్ రెడ్డి లది అని తప్పుగా నమోదు చేసి పంపారని తెలిపారు.

అంతేకాకుండా, గతంలో రైతు వేదిక కోసం కేటాయించిన 20 గుంటల భూమిలో నుండి 10 గుంటలను తహసీల్దార్ కార్యాలయానికి చూపించడం, ఆర్అండ్‌బి రోడ్డుకు నిబంధనల ప్రకారం వదలాల్సిన స్థలాన్ని వదలకుండా కేవలం సెంటర్ నుండి 20 ఫీట్లు మాత్రమే వదిలి ప్రపోజల్ పంపడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్య వివరించగా కలెక్టర్ గారు స్పందించి



స్వయంగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని సర్పంచ్ అనిల్ తెలిపారు.

# అంగరంగ వైభావంగా అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్ అక్టోబర్05:( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత శ్రీ నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం లో

విద్యార్థులు , పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడడం జరిగింది . తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు, మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియచేశారు, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీక అని,. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

తెలంగాణ సంస్కృతి-–సంప్రదాయాలను కాపాడుకుందాం..

బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందాం..

ఈ కార్యక్రమం లో నిజామాబాద్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి గారు, ప్రిన్సిపాల్స్, విట్టల్, అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు

# విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలకు వేదికగా 'అన్వేషణ 2K26' ఐడియాథాన్

## – 23 విద్యార్థి బృందాల వినూత్న ప్రాజెక్టుల ప్రదర్శన.. తదుపరి దశకు 10 బృందాల ఎంపికకు షార్ట్‌లిస్టింగ్

చౌటకూర్ అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో 'అన్వేషణ 2ఖ26 -- ఐడియాథాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, శాంసంగ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 23 విద్యార్థి బృందాలు పాల్గొని తమ వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలు, ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించిన అనంతరం 10 బృందాలను తదుపరి దశకు షార్ట్‌లిస్ట్ చేసే ప్రక్రియను చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**సాంకేతికతతో భవిష్యత్ నిర్మాణం**

"డిజైనింగ్ టుమారోస్ ఇంటెలిజెంట్ ఎకోసిస్టమ్: కనెక్టింగ్ పీపుల్, మెషీన్స్ అండ్ ది ప్లానెట్" అనే ప్రధాన అంశానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, సోషల్ ఇంపాక్ట్, పర్యావరణ పరిరక్షణ, ఇంధన సామర్థ్యం తదితర అంశాలను ఆధారంగా చేసుకుని విద్యార్థులు సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదించారు.

ఈ ఐడియాథాన్ ద్వారా విద్యార్థుల్లో సమస్యలను గుర్తించే సామర్థ్యం, సృజనాత్మక ఆలోచనా విధానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పరిష్కారాలను రూపొందించే నైపుణ్యం పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే టీమ్‌వర్క్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు అనుభవం లభించింది.

**నిపుణుల పరిశీలన.. ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం**

కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను నిపుణుల బృందం పరిశీలించింది. ప్రాజెక్టుల నూతనత్వం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, ఉపయోగకరత, సామాజిక ప్రభావం, ప్రెజెంటేషన్ విధానం, ప్రాజెక్ట్ డెమో తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని మూల్యాంకనం చేశారు. జ్యూరీ సభ్యులు, నిపుణులు అందించిన సూచనలు విద్యార్థులు తమ ఆలోచనలు, ప్రాజెక్టులను మరింత మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడనున్నాయి.

**పాఠశాల విద్యార్థులతో జ్ఞాన భాగస్వామ్యం**

అన్వేషణ కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థుల మధ్య జ్ఞానాన్ని పంచుకునేలా, మెంటరింగ్ ద్వారా ఇన్నోవేషన్, క్రియేటివిటీని ప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. వాస్తవ జీవితంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణ సాధ్యమైన పరిష్కారాలను రూపొందించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించారు.

**అధికారులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో కార్యక్రమం**

కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ యూసీఈఎస్ ప్రిన్సిపల్, సీనియర్ ప్రొఫెసర్ డా. ఎస్. విశ్వనాథ రాజు చైర్మన్‌గా, వైస్ ప్రిన్సిపల్ డా. వై. రాఘవేందర్ రావు కో–చైర్మన్‌గా వ్యవహరించారు. సీఎస్ఈ విభాగాధిపతి డా. పి. శ్వేత కన్వీనర్‌గా, డా. పి. కృపా సాగర్ ఈవెంట్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు.




అన్వేషణ కార్యక్రమ ప్రతినిధి శ్రీ జె. విశ్వ చైతన్య, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ కె. బాలరాం, జ్యూరీ సభ్యులు డా. ఎం.సి. చెన్నయ్య, శ్రీ కె. శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు.

కార్యక్రమ విజయవంతానికి సీఎస్ఈ విభాగానికి చెందిన ఫ్యాకల్టీ గైడ్స్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, సపోర్టింగ్ స్టాఫ్‌తో పాటు రెండో సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించారు.

**10 బృందాలకు తదుపరి దశకు అవకాశం**

23 విద్యార్థి బృందాలు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించిన అనంతరం 10 బృందాలను తదుపరి దశకు షార్ట్‌లిస్ట్ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్వేషణ 2ఖ26 ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలనే స్ఫూర్తి పెంపొందిందని వారు పేర్కొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో చౌటకూర్‌లో అభివృద్ధి పనులకు ఊపందిన వేగం

## - మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..
## - గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు సమీకరించే దిశగా చర్యలు

చౌటకూర్, అక్టోబర్ 05 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తోంది. గ్రామంలోని మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంపై గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు రూ.10 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.6 లక్షలు వినియోగించేందుకు నిధులు మంజూరయ్యాయి. మొత్తం రూ.16 లక్షల నిధులతో గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

గ్రామ పంచాయతీ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను సమన్వయం చేసుకుంటూ గ్రామంలోని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

**డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం**

చౌటకూర్ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోవడం, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులను తగ్గించే అవకాశం ఉంది. మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అదేవిధంగా గ్రామంలోని అంతర్గత రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు తదితర అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామ పంచాయతీ భావిస్తోంది. గ్రామంలో ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



**సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధికి మరింత ఊతం**

గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధి పనులకు మరింత వేగం తీసుకురావచ్చని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన నిధులను గ్రామ అవసరాలకు అనుగుణంగా వినియోగించి మౌలిక వసతులను మెరుగుపరిస్తే ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది.

గ్రామం మండల కేంద్రంగా ఉన్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరుతున్నారు.

మరిన్ని నిధులు సమీకరించాలి

చౌటకూర్‌ను మరింత అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులపై నిరంతరం దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రస్తుతం మంజూరైన సీఎస్ఆర్, గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టే పనులు పూర్తయిన అనంతరం గ్రామంలో ఇంకా అవసరమైన పనులను గుర్తించి వాటికి కూడా నిధులు సమీకరించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో పాటు వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులను సమీకరించి గ్రామాభివృద్ధికి వినియోగిస్తే చౌటకూర్‌లో మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని పేర్కొంటున్నారు.

**అభివృద్ధి పనులపై స్థానికుల ఆశలు**

చౌటకూర్ గ్రామాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంజూరైన నిధులను పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో వినియోగించి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరుతున్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని సీఎస్ఆర్ నిధులను సమీకరించి గ్రామంలోని మిగిలిన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చౌటకూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేలా గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.